


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

శనివారం | 25 అక్టోబర్ 2025

పేజీలు 8


# రుద్దుడే రుద్దుడు....




◆ హంగామా ఎక్కువైతే ఆశలు ఆవిరే,,

◆ ఇప్పటికే కనుమరుగైన పలువురు నేతలు,,

◆ వైసీపీకి మేలు చేసేందుకే రుద్దుడు కార్యక్రమం,,,

◆ పార్టీలనే ప్రభావితం చేసేందుకు విశ్వ ప్రయత్నాలు

◆ తాము చదువుకున్న గోతిలో తామేపడే అవకాశం ఉందంటున్న మేధావులు,,

రాజంపేట నియోజకవర్గంలో రుద్దుడు కార్యక్రమాలు ఎక్కువయ్యాయి. అవి ఎంతలా అంటే ఈ రుద్దుడికి సబ్బు అరిగిపోతుంది కానీ నాయకులకు మురికి పోయి వెలుగు మాత్రం రావడం లేదు. ఇలాంటి రుద్దుల్ల దెబ్బకి ఇప్పటికే అనేకమంది మిగతా 2లో




## శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలి

**-అన్నమయ్య జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలసిన చమర్తి జగన్ మోహన్ రాజు**

**రాయచోటి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలో శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించి ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిలిని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు కోరారు. శుక్రవారం రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మరియు రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు రాయచోటి ఎస్పీ ఆఫీసు నందు అన్నమయ్య జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ ధీరజ్ కునుబిల్లిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో శాంతిభద్రతల విషయంలో యువ అధికారులు మెరుగ్గా పనిచేస్తారని, కూటమి ప్రభుత్వంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు తావులేకుండా ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ లా అండ్ ఆర్డర్‌ను పాటించేలా నడిపించాలని కోరానని, అన్నమయ్య జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీనీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు చమర్తి తెలియజేశారు.









## సీఎం చంద్రబాబునే నమ్ముకున్నా...

* పార్టీ కోసం అంకితభావం పనిచేస్తున్నా
* రాష్ట్ర గిరిజనుల అభివృద్ధికై పలు సేవా కార్యక్రమాలు
* టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి బుక్కే మనోహర్ నాయక్

**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నమ్ముకొని తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి బుక్కే మనోహర్ నాయక్.విద్యావంతుడు,గిరిజనుల ప్రజాబలమైన వ్యక్తి,అన్ని అంశాలపై సంపూర్ణ అవగాహన కలిగి పార్టీ కోసం అంకితభావంతో పనిచేసుకుంటూ వెళు న్నారు.తెలుగుదేశం పార్టీ గిరిజన విభాగంలో రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీ ఆదేశించిన అన్ని కార్యక్రమాలు పాల్గొంటూ 2024 ఎన్నికలలో రాష్ట్రంలో గిరిజనుల ఓటు బ్యాంకింగ్ ఉన్న ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తూ కూటమి ప్రభుత్వం గెలవడానికి సమర్థవంతమైన పనితీరును కనబరిచి గెలుపును కృషి చేశారు.పార్టీ శ్రేయస్సు విషయంలో రాజకీయ ప్రయోజనాలు ఆశించకుండా రాజీపడని మనస్తత్వంతో ఎంతటి వాడినైనా ఎదిరించే తత్వం – కలిగిన నేతగా పార్టీలో రాణిస్తున్నారు.అభివృద్ధి సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధతో పనిచేయటం సొంత నిధులతో సేవా కార్యక్రమాలు,పార్టీ కార్యక్రమాలు అమలు చేసుకుంటూ వెళ్తున్న బుక్కే మనోహర్ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు నడిపించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు తన అనుభవాన్నంతా రంగరించి చేస్తున్న కృషి 16 నెలల పాలనలోనే సత్ఫలితాలు ఇస్తున్నట్లు తెలిపారు. మిగతా 2లో

# సచివాలయ పరిపాలనాధికారి డుమ్మా

**-తనిఖీకి వెళ్లిన ఎంపీడీవో సీరియల్**

**-నలుగురు మాత్రమే సచివాలయంలో కనపడ్డ సిబ్బంది**



**చిట్వేలి, మేజర్ న్యూస్:** సచివాలయం అంటే ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించేందుకే ప్రభుత్వం ఈ సచివాలయ వ్యవస్థను ప్రతిష్టాత్మకంగా సచివాలయ సిబ్బంది పనితీరుపట్ల కేస్ అగ్రహారం గ్రామపంచాయతీ సచివాలయం పని తీరు తేటతెల్లనైంది. శుక్రవారం, ఉన్నట్టుండి చిట్వేలు ఎంపీడీవో శ్రీనివాసులు, ఆ సచివాలయాన్ని తనిఖీ చేశారు. సచివాలయ పరిపాలనాధికారి ఓబులేసు, అక్కడ కనపడకపోవడంతో ఎంపీడీవో సీరియస్ అయ్యారు. సిబ్బంది ఉన్నారని చూస్తే ఆయన వెళ్లిన అప్పటికి ముగ్గురు ఉన్నారు. ఐదు నిమిషాల తర్వాత మరొకరు వచ్చారు. ఆ నలుగురు మాత్రమే కనపడ్డారు. పరిపాలనాధికారి సెలవు ఏమన్నా పెట్టాడా అని అడిగిన మాటకు ఎంపీడీవో నా పర్మిషన్ ఏమీ తీసుకోలేదని అతను ఎక్కడున్నాడో తెలియడం లేదని ఎంపీడీవో అన్నారు. ఒకవైపు వర్షాలు పడుతున్నాయి సచివాలయ పరిపాలన అధికారి ప్రజలకు అందుబాటులో ఉండాల్సింది పోయి తను ఇష్టానుసారంగా వ్యవహరించిన తీరును ఎంపీడీవో తీవ్రంగా తప్పుపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు, మాట్లాడుతూ సచివాలయం ప్రజలకు నమ్మకం అన్నారు. సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలన్న విషయం తెలియదా అని ఆయన సిబ్బందిని ప్రశ్నించారు. పరిపాలనాధికారిపై ఆ గ్రామంలోని పలువురు రైతులు ప్రజలు ఎప్పుడు వస్తాడో ఎప్పుడు వెళ్తాడో తెలియదని ఆ అధికారి లేకపోవడం వలన ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఎంపీడీవో దృష్టికి తీసుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. సచివాలయాల తనిఖీలు చేస్తూ ఉంటానని ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాలను పూజా తప్పకుండా పాటించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సచివాలయ సిబ్బందికి ఆయన సూచించారు. ఇలాగే జరిగితే ఉపేక్షించేది లేదని పారిశుద్ధ్యం, పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న విషయం తెలియజేశారు. సచివాలయ పరిపాలన అధికారిపై ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తానని ఈ సందర్భంగా ఎంపీడీవో వెల్లడించారు.

# కర్నూలు బస్సు ప్రమాదం అత్యంత విషాదభరితం

**- ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి : సిపిఎం**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** హైదరాబాద్ నుండి బెంగుళూరు వెళుతున్న ఒక ప్రైవేట్ బస్సు కర్నూలు వద్ద అగ్నిప్రమాదానికి గురై ఇద్దరు చిన్నారులతో సహా దాదాపు 20 మంది మరణించడం పట్ల సిపియం అన్నమయ్య జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.ఈ మేరకు శుక్రవారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు అగ్నికి ఆహుతి అయ్యి మరణించిన వారికి ప్రగాఢ సంతాపం ప్రకటించారు.మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని,గాయపడిన వారికి అత్యవసర చికిత్స అందించి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బస్సులు నిర్వహించే ప్రయివేటు యాజమాన్యాలు ప్రమాదాలు జరగకుండా తగిన రక్షణ చర్యలు పాటించడం లేదని,అందుకే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని విమర్శించారు.హైవేలలో ప్రమాదాల నివారణకు ప్రభుత్వాలు కూడా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి,ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సిపిఐ (యం) కర్నూలు జిల్లా కార్యదర్శి గౌల్దేశాయితో కూడిన బృందం పరామర్శించింది.

# రైల్వే కోడూరులో చింతం నగర్ దుస్థితి కనపడదా?



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని చింతం నగర్ లో కొత్త రోడ్డు నిర్మాణం పేరుతో బాగున్న రోడ్డును జె సి బి లతో రోడ్డు మధ్యలో త్రవ్వి అస్తవ్యస్తంగా చేశారు. కనీసం నడవడానికి వీలులేకుండా వాహనాలు రాలేని పరిస్థితిలో ఉన్నవి. అత్యవసర పరిస్థితులలో అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితిలో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని స్థానిక మండల రెవెన్యూ అధికారి డి, టీ మానసా కు, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ నాగిరెడ్డి కి,



పంచాయతీ కార్యదర్శి శివశంకర్ రాజు కు కలిసి వారికి వినతిపత్రం అందజేశారు. చింతం నగర్ ప్రాంతంలోని రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారైనాయి.వీటి గురించి తక్షణమే చర్యలు చేపట్టాలని బిజెపి నాయకులు రాష్ట్ర కిసాన్ మోర్చా హార్టికల్చర్ మాజీ కన్వీనర్ తోట శ్రీనివాసులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తోట శ్రీనివాసులు తోపాటు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ వర్మ , బిజెపి మండల అధ్యక్షులు సాయం శ్రీధర్, పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబునే నమ్ముకున్నా...

**(మొదటి పేజీ తరువాయి)**యువనేత ఐటీ మంత్రి నారాలోకేష్ రాష్ట్రంలో నిరుద్యోగ యువతను ఆదుకునే క్రమంలో ప్రపంచప్రసిద్ధి గాంచిన ఎన్నో దిగ్గజ కంపెనీలను రాష్ట్రానికి తీసుకురావడంలో చేస్తున్న కృషి అనిర్వచనీయమన్నాడు ఏ.పీకి గూగుల్ రావడం నారా లోకేష్ పనితీరుకు నిదర్శనమన్నారు.నారా లోకేష్ ఒక యజ్ఞంలో రాష్ట్ర అభివృద్ధి కోసం,నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నారన్నారని కొనియాడారు.లోకేష్ లాంటి నేత నిరంతర కృషి వల్ల రాష్ట్రం త్వరలోనే దేశంలో ఉన్నత శ్రేణి ఐటి హబ్ గా మారనుందన్నారు.ఈ ఇరువురు నేతలు చూపిన మార్గంలో వారి స్ఫూర్తిదాయకమైన నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శిగా పునర్నిర్మాణంలో భాగం కావడం నా అదృష్టంగా భావిస్తున్నానని బుక్కే మనోహర్ నాయక్ పేర్కొన్నారు.నామినేటెడ్ పదవులలో తనకు ప్రాధాన్యత నివ్వాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# రుద్ధుడే రుద్దుడు,,

**(మొదటి పేజీ తరువాయి)** **నాయకులు గంపెడు ఆశలతో వచ్చి రాజంపేట నియోజకవర్గంలో కనుమరుకైన పరిస్థితి. మరి చూడాలి భవిష్యత్తులో మరింత మంది కనుమరుగు అయ్యేందుకు ఈ రుద్దుల్ల కార్యక్రమం దోహదపడుతుందో**

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** ఎదుట వాడిని దెబ్బ కొట్టాలంటే ముందు మనం బలంగా తయారవ్వాలి. అలా కాకుండా ఎవరో చెప్పారని నువ్వు బలవంతుడు అనుకొని ఎదుటి వారి బలాన్ని తక్కువగా అంచనా వేసి ముందుకు వెళితే బొక్కబోర్లా పడడం ఖాయం. ఈ విషయం ఎందుకు చెప్తున్నారంటే రాజకీయాలలో అవతల వారి పొగడ్తల కంటే ప్రజలలో నమ్మకమే ముఖ్యం. ముఖ్యంగా రాజంపేట నియోజకవర్గం రాజకీయాలు ప్రత్యేకంగా ఉంటాయి. ఈ నియోజకవర్గం పై అనేకమంది గంపెడ ఆశలు పెట్టుకుని ఇక్కడ భారీగా ఖర్చుపెట్టి అటు తర్వాత కొంతమంది భజనపరుల దెబ్బకి ఆర్థికంగాను రాజకీయంగాను ఉనికి కోల్పోయారు. రాజంపేట నియోజకవర్గంలో గతంలో టిడిపి నాయకులు, ప్రస్తుత వైసిపి నాయకులు కూడా గంపెడు ఆశలతో నియోజకవర్గంలో అడుగుపెట్టి అటు తర్వాత రుద్దుడు కార్యక్రమంలో భాగంగా భారీగా ఖర్చు చేసుకుని ఎటు కాకుండా పోయారని పలువురు ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకు రాజంపేట టిడిపి ఇన్చార్జ్ పలానా వారంటూ అనేక పత్రికలు చానళ్లు విపరీతంగా ప్రచారం చేసిన అధిష్టానం మాత్రం టిడిపి పార్లమెంటు అధ్యక్షుడిగా పనిచేస్తున్న వ్యక్తికే అసెంబ్లీ ఇన్చార్జిగా కూడా అవకాశం కల్పించింది. అంటే ఎంత రుద్దినా అటు అధిష్టానానికి కానీ, ఇటు ప్రజలకు కానీ అందుబాటులో ఉంటూ, నమ్మకం కలిగిన నాయకుడికే పదవులు లభిస్తాయని పరిస్థితిని ఇప్పటికీ చాలామంది నాయకులు గమనించడం లేదని పలువురు ఎద్దేవా చేస్తున్నారు,,,

**టిడిపి బలహీన పరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నారా?**

టిడిపిని రాజంపేట నియోజకవర్గంలో ఎదగనివ్వకుండా, బలోపేతం కాకూడదనే లక్ష్యంతో కొందరు రుద్దుడు కార్యక్రమాలు పెట్టి మరిపైకి లేపేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని, ఇప్పుడిప్పుడే గాడినపడుతున్న తెలుగుదేశం పార్టీని బలోపేతం కాకుండా చేయడమే లక్ష్యంగా వైసిపి డైరెక్షన్లోని కొందరు కూటమి నాయకులు పనిచేస్తున్నారని, అందుకే నిరంతరం రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో టిడిపి బలోపేతం కాకుండా ఏదో ఒక వంక చూపుతూ అలజడి రేపేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నారని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రాజంపేట నియోజకవర్గంలో టిడిపి రాబోయే ఎన్నికల లక్ష్యంగా సమిష్టిగా ముందుకు వెళ్తుంటే సమిష్టిగా వెళితే టిడిపి బలోపేతం అవుతే అందుకు కారణమైన నాయకులకు మంచి పేరు వస్తుందని, అలాంటి మంచి పేరు వస్తే వారు రాజంపేటలో పాతుకుపోవడం ఖాయమనే ఉద్దేశంతోనే నిరంతరం మూడు నెలలకు ఒకసారి ఎవరో ఒక నాయకుని టిడిపి బలోపేతం కాకుండా బూచిగా చూపుతూ రుద్దుడు కార్యక్రమాలు నిర్వహించే కొంతమంది నాయకులు నిరంతరం పనిచేస్తున్నారని, ఎంతమంది ఎన్ని చేసినా రాజంపేట నియోజకవర్గంలో టిడిపి అధిష్టానం అండతో తెలుగు తమ్ముళ్లు సమిష్టిగా పనిచేసే మంచి విజయం సాధించేలా ముందుకు వెళ్తామని తెలుగు తమ్ముళ్లు తెలియజేస్తున్నారు. మరి తెలుగు తమ్ముళ్ల ధీమా ముందు ఈ సబ్బు రుద్దు కార్యక్రమాలు పనిచేస్తాయో లేదో. ఆఖరుకు తెలుగు తమ్ముళ్లే మీ సబ్బు స్లో నా ఏంటి అనే డైలాగుతో దిమ్మ తిరిగే షాక్ ఇవ్వడం మాత్రం తథ్యంగా కనిపిస్తుంది.

# గిరిజన హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు కృషి చేయాలి

**- మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్**

**- గిరిజన ప్రజా చైతన్య యాత్ర గోడపత్రికలు ఆవిష్కరణ**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించి,గిరిజన హక్కుల పరిరక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేయాలని ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు,మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ డిమాండ్ చేశారు.శుక్రవారం మదనపల్లె ప్రెస్ క్లబ్ నందు గిరిజన ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు కావస్తున్నా నేటికీ రాష్ట్రం లక్షలాదిమంది గిరిజనులకు కనీసం కూడు,గూడు,నీడ లేక పరితపిస్తున్నారని,ఇప్పటికీ రేషన్ కార్డు,ఆధార్ కార్డు లేక దుర్భరమైన జీవితాలు జీవిస్తున్నారన్నారు.గిరిజనుల అభివృద్ధికి ప్రతి ఏటా కేటాయిస్తున్న కోట్లాది రూపాయల నిధులను దారి మళ్లించడంతో గిరజనుల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు.కావున చట్టసభలలో గిరిజనుల తరఫున ప్రాతినిథ్యం వహించే వ్యక్తి ఉండాలన్నారు.రాజకీయంగా మన్యం ప్రాంతాలకే పరిమితం చేయటం వల్ల మైదాన ప్రాంత గిరిజనులకు 58 ఏళ్లుగా అన్యాయం జరుగుతోందన్నారు.హక్కులను కాపాడుకునేందుకు గిరిజనులంతా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాలని పిలుపునిచ్చారు.వేరే కులాలను ఎస్టీ జాబితాలోకి చేర్చే ప్రతిపాదనను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం ప్రజా చైతన్య యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సంఘం అన్నమయ్య జిల్లా నాయకులు నాగూనాయక్,కృష్ణ గోపాల్ నాయక్,చిన్ని నాయక్,గిరిజన ప్రజా సమాఖ్య నాయకులు మూడే ప్రసాద్ నాయక్,సోమశేఖర్ నాయక్,నాగే నాయక్,సురేంద్ర నాయక్,లక్ష్మా నాయక్,మంగే నాయక్,నరసింహ నాయక్,హనుమంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హొటళ్లను తనిఖీచేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు

**- నిలువ ఉంచిన ఆహార పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవు**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రెస్టారెంట్లు,హొటల్స్,టిఫిన్ సెంటర్లలో పరిశుభ్రత పాటించాలని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కే.ఎస్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం మదనపల్లె పట్టణంలోని పలు రెస్టారెంట్లు,హొటల్స్ లో స్థానిక మున్సిపల్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు.పరిశుభ్రత పాటించని కొన్ని హొటల్స్ కు నోటీసులు జారీ చేశారు.ఈ సందర్భంగా బాషా మాట్లాడుతూ రెస్టారెంట్లు,హొటళ్లలో పరిశుభ్రత ముఖ్యమని,వంటకాలు వండే కిచెన్లలోను,వడ్డించే ప్రాంతంలోనూ శుభ్రంగా ఉండాలన్నారు. దాంతోపాటు మన్నికగల కూరగాయలను వస్తువులను వాడాలని సూచించారు.ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా హొటల్స్,రెస్టారెంట్లు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.






# సర్దార్ ఏ150-యూనిటీ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ

**రాయచోటి ,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ "సర్దార్ ఏ150 – యూనిటీ మార్చ్" పోస్టర్‌ను ఆవిష్కరించారు. భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రితవ్య శాఖ మై భారత్ కేంద్ర ఆధ్వర్యంలో లొ సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి ఉత్సవలలో భాగంగా నవంబర్ నెల 5న వ తేదీన అన్నమయ్య జిల్లా రాయచోటిలో జిల్లా స్థాయి పాదయాత్ర పోస్టర్ అయన ఆవిష్కరణ సందర్భంగా విషయాన్నీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువత పాల్గొని దేశ ఐక్యతకు చిహ్నమైన సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని ఘనంగా జరుపుకోవాలని కోరారు. యువతలో ఐక్యత, దేశభక్తి మరియు సర్దార్ పటేల్ స్ఫూర్తిని వ్యాప్తి చేయడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం అని కడప మరియు అన్నమయ్య జిల్లాల జిల్లా యువ అధికారి బి. ప్రదీప్ కుమార్ అన్నారు అదేవిదంగా జిల్లాలో పలు రకాలైన కార్యక్రమాలు అనగా వాక్తువ్య వ్యాస రచన, డ్రాయింగ్ మరియు వివిధ రకాలైన కార్యక్రమాలు నిరహిస్తున్నట్లు అయన వివరించారు. ఈ కార్యాక్రమం లో మై భారత్ కేంద్ర ఘనంక అధికారి ఎం.సి. బాబు రెడ్డి గారు, శ్రీ సురేంద్ర రెడ్డి (వీఆర్డీఎస్) స్వచ్ఛంద సంస్థ ప్రెసిడెంట్, మై భారత్ వాలంటీర్స్ వెంకటేశ్వర్లు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నాదెండ్ల మనోహర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పీలేరు జనసేన పార్టీ శ్రేణులు



**కేవి పల్లి మేజర్ న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం తిరుపతికి విచ్చేశారు. ఆయన శ్రీపద్మావతి గెస్ట్‌హౌస్‌లో బస చేశారు. జనసేన పీలేరు పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిని పూల గుత్తితో సత్కరించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల నాయకులు మున్నా మాట్లాడుతూ "మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రజా సమస్యల పట్ల సానుకూల దృక్పథం కలిగిన నాయకుడు. రాష్ట్రంలో పారదర్శక పాలన, సమర్థవంతమైన పౌరసరఫరా వ్యవస్థను నెలకొల్పడంలో ఆయన కృషి ప్రశంసనీయమైనది. పీలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుండి ప్రత్యేక దృష్టి కావాలని మేము కోరాము" అని పేర్కొన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం. పీలేరుతో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేస్తాం. పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని అన్నారు. పై కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కలప రవి, ఎన్ఆర్ఐ రామచంద్ర నాయక్, వాయల్పాడు మండల అధ్యక్షుడు రెడ్డప్ప, వాయల్పాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్, పీలేరు మండల జనసేన ప్రధాన కార్యదర్శి షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# స్క్రబ్ టైఫస్ వ్యాధి గూర్చి తెలుసుకుందాం

## - డిప్యూటీ హెచ్ఇఓ కొండయ్య

**కేవి పల్లి మేజర్ న్యూస్:** నేల గడ్డియందు గల క్రిముల వల్ల వచ్చే స్క్రబ్ టైపస్ వ్యాధిపై అందరిలో అవగాహన అవసరమని డిప్యూటీ హెచ్ఇఓ కొండయ్య అన్నారు. శుక్రవారం పీలేరు మోడల్ కాలనీలో ఉచిత వైద్యశిభిర నిర్వహణలో సీజనల్ వ్యాధుల-నియంత్రణ చర్యలు పై అవగాహన కల్పించారు. తీవ్ర తల వంటి నొప్పులు తో కూడిన జ్వరం, శరీరము పై దద్దుర్లు, కండ్ల కళక లక్షణాలతో మొదలయ్యే "స్క్రబ్ టైపస్" వ్యాధి రికెట్షియా అనే బాక్టీరియా కలిగి ఉన్న మైట్స్ యొక్క లార్వా కుట్టిన 10 రోజుల్లో వ్యక్తికి ఈ వ్యాధి వస్తుందని, వ్యక్తి నుండి వ్యక్తికి రాదని,రక్త పరీక్షల ద్వారానే కనుగొనే ఈ వ్యాధి వ్యక్తినుండి వ్యక్తికి రాదని, ప్రాణాంతకమే లేని ఈ వ్యాధికి వ్యాక్షిన్లు లేవని, వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా..ఎలుకలు, చుంచు, చిట్టి ఎలుకలు పందికొక్కులు నిర్మూలించాలని మరియు ఇవి సంచరించే ప్రాంతాల్లోని గడ్డిపై నిద్రించుట,కూర్చోనుట చేయరాదని. నివాస ప్రాంత పరిసరాల్లో గడ్డిపై గమాక్సిన్/మలాథియన్,లాంటివి పిచ్చికారి చేయాలని వ్యాధులపై



అవగాహన కొండయ్య కల్పించి, వైద్యశిభిరములో ఏయన్ యం/సిబ్బందిచే 12 మందికి చిరువ్యాధులకు చికిత్స చేసి మందులు పంపిణి చేశారు. కార్యక్రమంలో కావాలిపల్లి సచివాలయ అందురు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పేరుకే స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ... అభివృద్ధి మాత్రం శూన్యం..

**-ప్రజలు డ్రైనేజీ నీటిలో మునుగుతున్నా పట్టించుకోరా**

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్**






**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి పట్టణం స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా పేరుకు మాత్రమే ఉన్నదని కానీ వాస్తవంగా డ్రైనేజి,రోడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా తయారైందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా కర్నూల్ జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం చూస్తుంటే చాలా బాధ అనిపిస్తుంద న్నారు. ప్రజలు సజీవ దహనం కావడం అత్యంత ఘోరం అన్నారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన జరగకుండా రాష్ట్ర ప్రభుత్వ%శీ% చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గాయపడిన వారు త్వరగా కొలుకోవాలని పిలుపునిచ్చారు. ఇకపోతే రాయచోటి పట్టణంలో కొద్దిపాటి వర్షానికే డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా మహమ్మద్ అలీపురా వీధి, కొత్తపల్లి ప్రాంతాల్లో డ్రైనేజీ నీరు ఇళ్లలోకి ప్రవేశించడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మున్సిపల్ అధికారులు మాత్రం ప్రజల సమస్యలను పూర్తిగా పట్టించుకోవడం లేదని విమర్శించారు. గత నెలలో కురిసిన తేలికపాటి వర్షానికే నలుగురు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ఇంత జరిగినా కూడా అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరం అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను తక్షణమే పునరుద్ధరించి, శాశ్వత పరిష్కారం చూపాలని కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన డిమాండ్ చేశారు.

**రాయచోటి – పింఛా రోడ్డు పనులు పూర్తి చేయాలి...**

రాయచోటి – పింఛా రహదారిలో ప్రయాణం చేయాలంటే నరకానికి ప్రయాణించినట్లుగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్ పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్ పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రయాణికులు ప్రాణాలను పణ్ణంగా పెట్టి ప్రయాణం చేస్తున్న అధి కారులకు కనపడటం లేదా ఆయన ప్రశ్నించారు. గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, విద్యార్థులు, ఉద్యోగులు నిత్యం ఈ రహదారిపై ప్రయాణాలు చేస్తుంటారన్నారు. ఇది ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనం అని అన్నారు. ప్రజలు ఈ రహదారి గుండా రాయచోటికి రావాలంటే ప్రమాదాలను ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా అధికరులు వెంటనే మేల్కొని ఈ రహదారిని పునరుద్ధరించాలని, లేదంటే కాంగ్రెస్ పార్టీ ప్రజలతో కలిసి ఆందోళనకు దిగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రతినిధి మన్సూర్ అలీ, డిసిసి ఉపాధ్యక్షులు దర్బార్ బాషా, డి సి సి చీఫ్ సెక్రటరీ అమీర్ భాషా, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ అలీ, సల్మాన్ పాల్గొన్నారు.

# 1న చలో హైదరాబాద్ దళితుల ఆత్మ గౌరవ ప్రదర్శన జయప్రదం చేయండి

**-గండికోట వెంకటేష్ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జ్**



**కేవి పల్లి మేజర్ న్యూస్:** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ నవంబర్ ఒకటో తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అన్నమయ్య జిల్లా సీనియర్ నాయకులు పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్పిఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం గత రెండు రోజులుగా విజయవాడ కేంద్రంగా జరిగిందన్నారు. సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై పాశవిక దాడి చేసిన దుండగుడుపై ఇప్పటివరకు కేసు నమోదు కాక పోవడాని తీవ్రంగా ఖండిస్తూ. దాడి చేసిన లాయర్ కిషోర్ పై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ.. దళితుల ఆత్మగౌరవాన్ని, అస్తిత్వాన్ని కాపాడే విధంగా నవంబర్ 1న హైదరాబాదులో లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించాలని పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశించారని తెలిపారు కావున అన్నమయ్య జిల్లాలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, విహెచ్ పిఎస్, అనుబంధ సంఘాల నాయకులుతోపాటు పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకత్వం అనుబంధ సంఘాలతో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనకు హాజరై విజయవంతం చేయాలని కోరారు విజయవాడ రాష్ట్ర కార్యవర్గంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై రవీంద్ర మాదిగ తో పాటు పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, పీలేరు మండలం ఎంఎస్పీ అధ్యక్షులు ఇంగ్లే బాలసుబ్రమణ్యం, కె.వి పల్లి మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సందిపోగల రాము, కలకడ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వంగిమల్ల హరినాధ, వాల్మీకిపురం ఎంఎస్పి సీనియర్ నాయకులు సంగీతం రవీశ్వరయ్య, రామసముద్రం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న హరితమ్మ, మౌర్య రెడ్డి

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకలలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ మేనల్లుడు మౌర్యా రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం గుట్టపల్లి సమీపంలోని శతమానం భవతి కళ్యాణ మండపంలో జరిగిన మన్విక మొదటి సంవత్సరం పుట్టినరోజు వేడుకలలో పాల్గొని ఆశీర్వదించారు. బర్త్డే కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్విక 100 సంవత్సరాల పాటు ఆయురారోగ్యాలతో ఉంటూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# అన్నమాచార్య యూనివర్సిటీలో "పైపింగ్ డిజైన్ ఇంజనీరింగ్" పై గెస్ట్ లెక్చర్



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేటలోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంఆధ్వర్యంలోఒకరోజుగెస్ట్ లెక్చర్ కార్యక్రమంఘనంగానిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సురేష్. సి. ఓంకారం, సీఈఓ, రాడికల్ఇంజినీరింగ్సొల్యూషన్స్,పూణే (మహారాష్ట్ర) హాజరై, "పైపింగ్ డిజైన్ ఇంజినీరింగ్" అనే అంశంపై విద్యార్థులకు విలువైన ప్రసంగం అందించారు.తనప్రసంగంలోఆయన పరిశ్రమలలో పైపింగ్ సిస్టమ్స్ రూపకల్పన, ప్రణాళిక, పదార్థాల ఎంపిక, భద్రతా ప్రమాణాలు మరియు ప్రాజెక్ట్ అమలులో ఎదురయ్యే సవాళ్ల గురించి విశదీకరించారు. ముఖ్యంగా ఆయిల్ మరియు గ్యాస్ ప్లాంట్లు, పవర్ ఉత్పత్తి యూనిట్లు, కెమికల్ పెట్రోకెమికల్ పరిశ్రమలు, ఫార్మాస్యూటికల్ ప్లాంట్లు,వాటర్‌ట్రీట్మెంట్ సిస్టమ్స్ వంటి రంగాలలో పైపింగ్ డిజైన్ ఇంజినీరింగ్ అనువర్తనాలను



వివరిస్తూ, ఈ విభాగంలో ఉన్న విశాలమైన కెరీర్ అవకాశాలను ప్రస్తావించారు. అలాగే విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని ఆయన ప్రత్యేకంగా సూచించారు.ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన 3,4 బి.టెక్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ గెస్ట్ లెక్చర్‌ను విభాగాధిపతి డా. జి.సురేష్ బాబు పర్యవేక్షణలో, అధ్యాపక బృందం సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థులు ఈ లెక్చర్ ద్వారా పరిశ్రమలో తాజా ధోరణులు, డిజైన్ సాఫ్ట్‌వేర్ వినియోగం భవిష్యత్ అవకాశాలపై విలువైన అవగాహన పొందారు.



# కర్నూల్‌లో జరిగిన బస్సు ప్రమాదం దురదృష్టకరం

## – మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా చిన్నటేకూరు సమీపంలో చోటుచేసుకున్న ఘోర బస్సు ప్రమాదంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ భయానక ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న నిరాపరాధ ప్రజలు సజీవదహనం కావడం హృదయ విచారకమని ఆయన తెలిపారు. ఈ విషాదకర సంఘటనతో అనేక కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో మునిగిపోయినట్లు పేర్కొంటూ, మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన శ్రీకాంత్ రెడ్డి, బాధితులకు ప్రభుత్వంవైపు నుంచి తగినంత ఆర్థిక సహాయం, అత్యుత్తమ వైద్య సేవలు అందేలా వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇలాంటి విషాదకర ప్రమాదాలు భవిష్యత్తులో మరల చోటుచేసుకోకుండా ఉండేందుకు రోడ్డు రవాణా విభాగం, బస్సు యాజమాన్య సంస్థలు కఠినమైన భద్రతా ప్రమాణాలు మరియు నియమావళి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలు అమూల్యమని, నిర్లక్ష్యం ప్రాణాంతకమవుతుందని శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు.

# పుల్లంపేట తపాలా శాఖ గ్రామీణ డాక్ సేవకుల ద్వారా నిత్యవసర సరుకుల పంపిణీ



**పుల్లంపేట, మేజర్ న్యూస్** : పుల్లంపేట మండల పరిధిలోని తపాలా శాఖ గ్రామీణ డాక్ కార్యాలయంలో, గ్రామీణ డాక్ సేవకుల సహకారంతో పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు మల్లు సుబ్బనరసారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల స్థితిగతులను అర్థం చేసుకుని, వారికి అవసరమైన సహాయం అందించేందుకు గ్రామీణ డాక్ సేవకులు చూపిస్తున్న సేవాభావం ఎంతో ప్రశంసనీయము. సేవలతోపాటు తమ దాతృత్వాన్ని ప్రదర్శిస్తూ 22 రకాల వస్తువులతో కూడిన నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం మనసును తాకే కార్యం. భవిష్యత్తులో ఇలాంటివే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని, వారి కుటుంబాలకు భగవంతుని ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని మన సంఘం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము" అని అన్నారు.ఈ కార్యక్రమంలో తపాలా శాఖ గ్రామీణ డాక్ సేవకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న హరితమ్మ ,మౌర్య రెడ్డి



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకలలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ మేనల్లుడు మౌర్యా రెడ్డి పాల్గొన్నారు .శుక్రవారం గుట్టపల్లి సమీపంలోని శతమానం భవతి కళ్యాణ మండపంలో జరిగినమన్వికమొదటిసంవత్సరంపుట్టినరోజువేడుకలలో పాల్గొని ఆశీర్వదించారు. బర్త్డే కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్విక100 సంవత్సరాల పాటు ఆయురారోగ్యాలతో ఉంటూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రి నాదెండ్ల మనోహర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పీలేరు జనసేన పార్టీ శ్రేణులు

**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం తిరుపతికి విచ్చేశారు. ఆయన శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్‌లో బస చేశారు. జనసేన పీలేరు పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిని పూల గుత్తితో సత్కరించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల నాయకులు మున్నా మాట్లాడుతూ "మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రజా సమస్యల పట్ల సానుకూల దృక్పథం కలిగిన నాయకుడు. రాష్ట్రంలో పారదర్శక పాలన, సమర్థవంతమైన పౌరసరఫరా వ్యవస్థను నెలకొల్పడంలో ఆయన



కృషి ప్రశంసనీయమైనది. పీలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుండి ప్రత్యేక దృష్టి కావాలని మేము కోరాము" అని పేర్కొన్నారు. అలాగే వారు రేషన్ సరఫరా వ్యవస్థ మెరుగుదల, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల వేగవంతం వంటి అంశాలపై మంత్రికి విజ్ఞప్తి చేశారు.మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం. పీలేరుతో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేస్తాం. పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని అన్నారు.పై కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాజనసేన పార్టీ కార్యదర్శి కలప రవి, ఎన్ఆర్ఐ రామచంద్రనాయక్,వాయల్పాడు మండల అధ్యక్షుడు రెడ్డప్ప, వాయల్పాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్, పీలేరు మండల జనసేన ప్రధాన కార్యదర్శి షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించండి

## మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ మ్మూర్తి

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని ప్రజలు, దూరా భారం నుండి వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామమ్మూర్తి అన్నారు.పట్టణంలోని కోటపల్లి సర్కిల్‌లో పృధ్వి ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్ ఆసుపత్రిని శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆస్పత్రిని ఘనంగా ప్రారంభించారు.అనంతరం డాక్టర్ పృథ్వీ రాజ్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు ఆయనకు ఘనంగా స్వాగతించి శాలువాతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఉత్తమ వైద్య సేవలు అందించి, అత్యవసర రోగులందరికి ప్రతిరోజు అందుబాటులో ఉండాలని ఆయన వైద్యులు, సిబ్బందిని సూచించారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులు పోలిశెట్టి సురేంద్ర సాపల సూరి, జనసేన నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలప రవి, కామిశెట్టి సుధాకర్, చెన్నా మురళి, కల్లూరు మునిరత్నం దూది నరేష్ సురేష్, ఖాదర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రోగులకు నాణ్యమైన సేవలో అందించి మన్ననలను పొందాలి

## మహేశ్వర రెడ్డి క్రిటికల్ కేర్ ఆసుపత్రి ప్రారంభంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రోగులకు నాణ్యమైన సేవలో అందించి మన్ననలను పొందాలని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంలోని నారాయణరెడ్డి హాస్పిటల్ మార్గంలో బోయపల్లె కు చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకుడు భాస్కర్ రెడ్డి కుమారుడు, క్రిటికల్ కేర్ వైద్యులు డాక్టర్ మహేశ్వర రెడ్డిచే నూతనంగా ఏర్పాటైన మహేశ్వరరెడ్డిక్రిటికల్‌కేర్ ఆసుపత్రి ప్రారంభంలో శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రోగుల ప్రాణాలను కాపాడడం, వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించడం అత్యంత పవిత్రమైనది వైద్యసేవ అని అన్నారు. అభివృద్ధి చెందుతున్న రాయచోటి పట్టణంలో ఆధునిక సదు పాయాలతో కూడినఈతరహా ఆసుపత్రులు ప్రారంభం కావడం గర్వకారణ మన్నారు. క్రిటికల్ కేర్ వైద్యులు డాక్టర్ మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తామని, ఆర్ టి సి డ్రైవర్,కండక్టర్‌లకు ఉచితంగా ఓపి చూడబడునని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలు సుబ్బారెడ్డి, వైఎస్ఆర్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, ప్రముఖ వైద్యులు డా బయారెడ్డి, నాయకులు శంకర్ రెడ్డి, దివాన్, శ్రీనివాసులు రెడ్డి,ఎర్ర బయన్న,నల్ల బయన్న తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంటాం

ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు బాలరాజు



**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేట జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు పేర్కొన్నారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యం లో శుక్రవారం ఐఎంఏ కార్యాలయం నందు జర్న లిస్టులకురాజంపేటపట్టణంలోని ప్రముఖ వైద్యు లచేహెల్త్‌కార్డులుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ లోని మూల స్తంభాలైన జర్నలిస్టులకు ప్రైవేటు ఆసుపత్రుల్లో తమ వంతు వైద్యం అందించే సదుపాయంతో కూడిన హెల్త్ కార్డులను తమ చేతులు మీదుగా పంపిణీ చేయడం ఆనందదాయకమని అన్నారు. ఐఎంఏమండలఅధ్యక్షులుచలమయ్య, గౌరవాధ్య క్షులు మరియు సీనియర్ డాక్టర్ చెన్నూరు సుధాకర్, వీరయ్య మాట్లాడుతూ హెల్త్ కార్డులు జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా వర్తిస్తుందని తెలిపారు. వైద్య వృత్తిలోకి రావడానికి ఎన్నో ఒడిదుడుకులు ఎదుకోవాల్సి వస్తుందని, వృత్తిపరంగా కూడా ఎన్నో ఆటుపోట్లు ఎదురవుతూ ఉంటాయని తెలిపారు. సమయంతో పని లేకుండా అన్ని వేళల్లోనూ రోగులకు వైద్య సేవలు అందించాల్సి ఉంటుందని, అన్ని మం దులు అందరికీ ఒకే విధంగా పని చేయవని, శరీర తత్వాన్ని బట్టి మందుల ప్రభావం ఉంటుందని, ప్రజలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, వైద్యులు ప్రత్యక్ష దైవాలని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం వారు తీసుకున్ననిర్ణయం అభినందనీయమని కొనియా డారు. అనంతరం డాక్టర్లకు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పత్రికేయుడు ఎ.ఎ.అలీషేర్,ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్య క్షులు బచోటి భాస్కర్, డాక్టర్లు ఐఎంఏ ప్రధాన కార్యదర్శి శ్రీహరి, కోశాధికారి ధనశ్రీ, సభ్యులు సి.సునీల్,డి.నవీన్‌చంద్ర,ఎం. శ్రీకృష్ణ, కే.మధు సూదన్ రెడ్డి సీనియర్ పాత్రికేయులు అప్పారావు, జిల్లాసంయుక్త కార్యదర్శి సురేష్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓబులేసు, తాలూకా కోశాధికారి కార్తీక్, సీనియర్‌పాత్రికేయులు గణేష్, విక్రమ్, ఉదయగిరి కళ్యాణ్, సునీల్, రాయలు, శ్రీహరి, నాగేంద్ర, ప్రశాంత్,సాయి,దుర్గయ్య, నరసింహ, వెంకట సుబ్బయ్య, మధుసూదన్, నరసింహ, ఇరువురి శివయ్య,దివాకర్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థి అద్భుత ప్రతిభ

– స్రాడెక్స్ లెర్నింగ్.కాం వెబ్‌సైట్ రూపొందించిన గణేష్ రెడ్డి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ నందు నూతన విద్యా సాంకేతిక సంస్థ స్రాడెక్స్ లెర్నింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూపొందించిన అధికారిక వెబ్‌సైట్ స్రాడెక్స్ లెర్నింగ్.కాంను యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ ఆవిష్కరించారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగంలో బి.టెక్ మూడవ సంవత్సరం చదువుతున్న ఎం. గణేష్ రెడ్డి ఈ వెబ్ సైట్ ను తయారు చేసినట్లు ఆయన అన్నారు. ఈ వెబ్ సైట్ ద్వారా అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్య,ఆన్‌లైన్ కోర్సులు మరియుఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడమే ప్రధాన లక్ష్యంగా తయారు చేసినట్లు ఆయనన్నారు. విద్యార్థులు స్వయంగా ముందుకు వచ్చి ఇలాంటి సృజనాత్మక ప్రాజెక్టులు రూపొం దించడం ఎంతో అభినందనీయమని,ఈ రకమైన యాజమాన్యాలు విద్యారంగంలో కొత్త దిశగా మార్పు తీసుకురాగల వన్నారు. స్రాడెక్స్ లెర్నింగ్ స్టార్టప్ వ్యవస్థాపకుడు మరియు విద్యార్థి గణేష్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి గణేష్ మాట్లాడుతూ ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రతి విద్యార్థి ఆవిష్కర్తగా ఎదుగుతాడని,భవిష్యత్తులో మరిన్ని విద్యా,శిక్షణ డిజిటల్ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ కంప్యూటర్‌సైన్స్‌డాక్టర్‌చంద్ర ప్రకాష్ గుప్త,విభాగా ధిపతి డాక్టర్ ఆర్.కల్పన,డాక్టర్ చొక్కనాదన్,డాక్టర్ ఆర్‌తులసిరామ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# తుఫాను వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

– ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి

**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణం గా అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా విస్తారంగా కురిసిన వర్షాలకుఅన్నమయ్య జిల్లాలో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక సిపిఐ కార్యాలయంలో రైతు సంఘం రాయచోటి ఏరియా అధ్యక్షులుహరినాధనాయుడుతో కలిసి మీడియాతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షానికి రైతులు సాగుచేసిన పంటలు నష్టపోయారన్నారు. జిల్లాలో కురుస్తున్న వర్షానికి నియోజకవర్గాల వారీగా దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ,ఉద్యానవన శాఖ అధికారులు పరిశీలించి నష్టపోయిన రైతు లను గుర్తించి వెంటనే ప్రభుత్వానికి నివేదికలో అం దజేసి పరిహారం అందేలా చూడాలన్నారు. అలాగే రైతులకు ఇన్పుట్ సబ్సిడీతో పాటు ఇన్సూరెన్స్



మంజూరు చేసి రబీ సీజన్ సాగుకు అవసరమైన విత్తనాలు,ఎరువులు 90 శాతం సబ్సిడీతో మంజూరు చేసి రైతులను కాపాడే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు.

# చిట్వేలి ఎంఈఓగా ఖాజా మొహిద్దిన్ బాధ్యతలు

– పాఠశాలలంటే మన బాధ్యతగా వ్యవహరించాలి – ఎంఈఓ షేక్ ఖాజా మొహిద్దిన్



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** నూతనంగా చిట్వేలు ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన షేక్ ఖాజా మొహిద్దిన్, ఆయనకు ఎంఈఓ 2 ఈశ్వరయ్య, ఉపాధ్యాయులు, కామాటం వెంకటేశ్వర్లు, కాలేశా, పలువురు ఉపాధ్యాయులు నూతనంగా శుక్రవారం ,బాధ్యతలు తీసుకున్న ఎంఈఓ కు శాలువా కప్పి పూలమాలలువేసి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలలంటే మనకు బాధ్యత అని విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యా యులపై ఉందన్నారు. విధుల విషయంలో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. పాఠ శాలల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకం డొక్కా సీతమ్మ, ప్రతి ఒక్క విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించేందుకు ఉపాధ్యా యులు ప్రత్యేక చొరవ చూపాలని సందర్భంగా ఆయనతెలియజేశారు. ఉపాధ్యాయుల సహకారం తోపాఠశాలనునాణ్యమైన విద్య విద్యార్థులకు అం దేలాకృషిచేస్తానని ఈసందర్భంగా ఆయన వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కార్యాలయ సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సెమిస్టర్ 2 పుస్తకాలు పంపిణీ



**నందలూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వంచే సరఫరా చేయబడిన సెమిస్టర్ 2 పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి అనంతకృష్ణ, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీచేశారు. విద్యార్థులకు పుస్తకాల భారాన్ని తగ్గించే క్రమంలో పాఠ్యపుస్తకాలను రెండు విడతలలో ప్రభుత్వం సరఫరా చేసిందని, అందులో భాగంగానవంబరునెలనుంచిమొదలయ్యేసెమిస్టర్ 2 సిలబస్ కు ముందుగానే ప్రభుత్వం పుస్తకాలను సరఫరా చేసింది. ఈ సందర్భంగా ఎంఈఓ హెచ్‌ఎం మాట్లాడుతూప్రభుత్వంపంపిణీచేసినపాఠ్యపుస్తకాలనుసక్రమంగా సద్వినియో గం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు నాగిశెట్టిలక్ష్మీనారాయణ, వల్లూరు మస్తాన్, ఫిజికల్ డైరెక్టర్ గౌరీ పాల్గొన్నారు.

## వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డిని కలిసిన ముస్లిం సోదరులు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజక వర్గానికి చెందిన సయ్యద్ మహమ్మద్, సయ్యద్ ఆథీల్, షేక్ గౌస్ కువైట్ లో ఉన్న సందర్భంగా ఇండియా నుంచి తెలుగు కళా సమితి ఆహ్వానం మేరకు పోయిన తరుణంలో అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు వైస్ ఎంపిపి, వైసీపీ సీనియర్ నాయకులు రామిరెడ్డి ధ్వజారెడ్డిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పూలబుకేతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆయనను కలిసి నందుకుఆనందంగాఉందనిఅన్నారు. ఈ సందర్భంగా ధ్వజారెడ్డి మాట్లాడుతూ ఎన్‌ఆర్‌ఐ సంఘం నాయకులకు ఘనంగా స్వాగతం పలికిన వారందరికీ కృతజ్ఞతలుతెలియజేశారు. అదేవిధంగాపేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ మీకోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన అన్నారు. కువైట్ లో సాల్మియా ప్రాంతంలో ఇంకా చాలా ప్రవాస భారతీయులను కలిసారు. కువైట్ కు ఏ1 అరబీ స్టోర్స్ కళాసమితి ఆహ్వానాన్ని అనుసరించి వచ్చిన విషయం విధితమే. అదేవిధంగాహాలిడేఇన్ హొటల్‌లో తెలుగు ప్రజలందరికీ అందుబాటులో ఉంటూవారిసమస్యలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయనకు కువైట్ దేశానికి వచ్చిననేపథ్యంలో ప్రవాస భారతీయులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులు ఆధార్ సేవలను వినియోగించుకోండి

**నందలూరు మేజర్ న్యూస్:** నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ బాలికల జూనియర్ కళాశాల మరియు ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఆధార్ సేవలను 5 – 17 సంవత్సరాలలోపు ప్రతి ఒక్క విద్యార్థి వినియోగించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి అనంత కృష్ణ, ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణలు కోరారు. ముఖ్యంగా విద్యార్థులందరూ తమ వేలిముద్రలను ఆధునికీకరించుకోవాలన ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ ఆధార్ సేవలను ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తుందని వారు చెప్పారు. శనివారం వరకు నాగిరెడ్డిపల్లి పాఠశాలలో ఈ ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయని వారు చెప్పారు. తరువాత 27వ తేదీ సోమవారం నుండి 30వ తేదీ గురువారం వరకు నందలూరు మెయిన్ ఉన్నత పాఠశాలలో ఈ ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తమ ఆధార్ కార్డులో ఫోటో, చిరునామా, పుట్టిన తేదీ, వేలిముద్రలు తదితరాలలో ఏవేని సవరణలు ఉంటే చేసుకు నేటందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా పాఠశాలల్లో ఆధార్ క్యాంప్ లను నిర్వహి స్తోందని, కనుక అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



# విద్యార్థులకు శక్తి టీం ఆధ్వర్యంలో అవగహన కార్యక్రమం



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలంలోని సెయింట్ జోసఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల అవరణలోపోలీస్ శాఖ లోని శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ జామాల్ ఖాన్ ఆధ్వర్యంలో మైనర్ పిల్లలు సెల్ ఫోన్లు వాడకం పై అవగాహన కల్పించడం జరిగింది, సెల్ ఫోన్ చూసే సమయం ఏదైనా తెలియని ఆప్స్ వచ్చినప్పుడు వాటిని అనుమతించ కూడనీ ,చాలా మంది పిల్లల తేలిక వారిని ఫోన్‌లో ఓపెన్ చేస్తున్నారని అది హేకర్స్ పని ఉంటుంది. మీ సెల్ ఫోన్ లో పూర్తి సమాచారం హేగ్ చేయడం జరుగును తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనాలు నపడం నేరం అని ,అతిక్రమించిన కఠిన శిక్షలు అమలు చేస్తారని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే వాహనాలు నడపాలి జమాల్ ఖాన్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ ఎస్ ఐ లక్ష్మి దేవి, పాఠశాల కరస్పాండెంట్ భూమన శివ శంకర్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయురాలు కమల, ఉపాద్యాయులు శౌరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్‌లో సిఎంను కలిసిన యెద్దల విజయ్ సాగర్



**నందలూరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దుబాయ్ పర్యటన కార్యక్రమంలో రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యెద్దల విజయ్ సాగర్. మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది అని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న విదేశీ పర్యటనల విజయ వంతం కావాలని ఆయన ఆశించారు. నవంబర్ 14న విశాఖపట్నంలో జరిగే సమ్మిట్‌కు పెట్టుబడి దారులను ఆంధ్ర ప్రదేశ్‌కు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాలు శాఖ మంత్రి బి సి జనార్ధన్ రెడ్డి, పరిశ్రమలు శాఖ మంత్రి టీ జి భారత్, అధికారులు ఆంధ్ర నిట్ చైర్మన్ రవి, గల్ఫ్ ఏనారై చైర్మన్ రవి రాధ కృష్ణ, ముక్కా తులసి మోదలగు వారు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ నాగేశ్వర రావును పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాయచోటి పట్టణ నివాసి, మాజీ కౌన్సెలర్, వైఎస్ ఆర్ సీపీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగేశ్వర రావు ఇటీవల గుండె బైపాస్ సర్జరీ చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి పొందుచున్నారు.శుక్రవారం రాయచోటి పట్టణంలోని హెచ్ ఎం డిగ్రీ కళాశాల వీధిలో నివాసం ఉన్న నాగేశ్వర రావును వైఎస్‌ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.త్వరితగతినఆరోగ్యవంతుడవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్ సీపీ బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయభాస్కర్,సోషియల్‌మీడియాజిల్లాఅధ్యక్షుడు నరేష్ స్వామి, మాజీ ఎంపిటిసిసగినాలశివ శంకర్,నాయకులు ఆమీర్ ,జావీద్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం

- సచివాలయ ఉద్యోగులకు నోషినల్ ఇంక్రిమెంట్లు కల్పించాలి
- పెండింగ్‌లో ఉన్న రూ.32,500 కోట్లు బకాయిలు చెల్లించాలి
- 26 జిల్లాల్లో ఏపిఎన్జీవో సంఘం నూతన కార్యవర్గాల ఏర్పాటు
- ఎపిఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని ఏపి ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ జేపీసీ రాష్ట్ర చైర్మన్ విద్యా సాగర్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్థానిక ఎన్జీవో భవన్‌లో ఉద్యోగుల, పెన్షనర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అంతకు ముందు బంగ్లా సర్కిల్ నుంచి బస్టాండు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భారీ ఎత్తున ఉద్యోగులు, పెన్షనర్లు పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశంలో ఎపి ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు విద్యా సాగర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఘన స్వాగతం పలికిన ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 జిల్లాలో ఎపి ఎన్జీవో సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్యోగ సంఘాలను పిలిపించి డిఏ ఇస్తామని చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంతే కాకుండా హెల్త్ కార్డులు వచ్చే 60 రోజుల్లో అందిస్తామని చెప్పడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఉద్యో



గులకు, పెన్షనర్లకు ఇన్సూరెన్స్ అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. మహిళ ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్ లను రిటైర్మెంటు వరకు వాడుకునేందుకు వీలు కల్పిస్తామన్నారు. ఆర్టీసి ఉద్యోగులు గత మూడుసంవత్సరాలుగాప్రమోషన్లు లేక ఇబ్బందులుపడుతున్నవిషయాన్నిసిఎం దృష్టికి తీసుకెళ్లడంతో వారందరికి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ప్రమోషన్లు కల్పించాలనిగత నెల రోజులుగా రాష్ట్ర యంత్రాంగానికి, ఛీఫ్ సెక్రటరీకి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. గత 6 సంవ త్సరాలుగా ఉద్యోగులు చీకటి యుగంలో మగ్గారని తెలిపారు. అంతే కాకుండా 3600 మందిపై కేసులు కూడా గత ప్రభుత్వం బనాయించడం జరిగిందన్నారు. హెచ్‌ఆర్ ఏ, ఫ్రిగ్మెంటును కోల్పోయామని తెలిపారు. గత 5 సంవత్సరాలలో పెండింగ్లో ఉన్న రూ. 32,500కోట్లబకాయిలనుప్రభుత్వం చెల్లించాల్సి ఉంది అన్నారు. దశల వారీగా బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటులో సుమారుగా950మంది ఎంపిహెచ్ఏ లకు హైకోర్టు ఉత్తర్వుల మేరకు తీసివేయడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి, ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి 950 మంది ఎంపిహెచ్ఏ లకు న్యాయం చేయాలని కోరడం జరిగిందన్నారు. గ్రామ, మండల, రాష్ట్ర స్థాయి వరకు ఎపి ఎన్జీవో సంఘాన్ని పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టాలని కార్యచరణ రూపొందినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివిరమణ,ఎపిఎన్జీవోజిల్లాఅధ్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శినిత్యపూజయ్య,కడప తాలూకా అధ్యక్షులు చిన్నయ్య, కోశాధికారి నాగార్జున, ఉపాధ్యక్షులు రాజగోపాల్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరారెడ్డి, జాయింట్ సెక్రటరీ మోహన్ రెడ్డి, ఉమెన్ వింగ్ చైర్మన్ గౌరి తదితరులు పాల్గొన్నారు.

# పిపిపి విధానంపై దుష్ప్రచారం చేస్తున్న వైకాపా,వామపక్షాలు



- కేంద్ర ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసి నేడు విమర్శలా
- పిపిపి విధానంతో వైద్య సౌకర్యాలు మెరుగవుతాయి
- బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి వెల్లడి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఏపీలోని కూటమి ప్రభుత్వం పిపిపి విధానంలో మెడికల్ కళాశాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందని,ఈ విధానంపై ప్రతిపక్ష వైఎస్సార్సీపీ,వామపక్షాలు అవాస్తవాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి విమర్శించారు.శుక్రవారం తన నివాసంలో బీజేపీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ 2018లో కేంద్ర ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల నిర్మాణాల ప్రతిపాదనను తీసుకు వచ్చిందన్నారు.అందులో భాగంగానే ఏపీకి 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేసిందన్నారు.వీటి నిర్మాణానికి 2019లో రూ.8,840 కోట్లు మంజూరు చేసిందని,అయితే అప్పటి వైసీపీ ప్రభుత్వం రూ.1,550 కోట్లు మాత్రమే ఖర్చుచేసి మిగిలిన నిధులను దుర్వినియోగం చేసిందన్నారు. అంతే కాకుండా నాబార్డ్ సైతం మెడికల్ కళాశాలల నిర్మాణానికి 15 శాతం రుణాలు ఇచ్చిందన్నారు.వీటిని సైతం ఆ పార్టీ నాయకులు స్వాహా చేశారన్నారు. గతంలో మెడికల్ కళాశాల పేరిట నిధులను దుర్వినియోగం చేసి,ప్రస్తుతం పిపిపి విధానంపై వైఎస్ఆర్సిపి నేతలు విమర్శలు చేస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. దీనికితోడువైకాపాకు వామపక్ష నాయకులు వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. దేశ,రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే వామపక్ష పార్టీల విధానమన్నారు.దేశంలోత్వరలోఆ పార్టీలు కనుమరగవడం ఖాయమన్నారు.పిపిపి విధానం అంటే పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ అని ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటా 70 శాతం,రాష్ట్ర ప్రభుత్వం వాటా 30 శాతం ఉంటుందన్నారు.వచ్చే ఏడాది అనగా 2026 నాటికి మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పూర్తిచేసి తరగతులు ప్రారంభించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ మదనపల్లి మెడికల్ కళాశాలపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కళాశాలను త్వరగా పూర్తి చేయాలని పట్టుదలతో ఉన్నారన్నారు,కళాశాల నిర్మాణం పూర్తయిన వెంటనే 150 ఎంబిబిఎస్ సీట్లు మరియు 25 పీజీ మెడికల్ సీట్లు విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయన్నారు. అదే విధంగా 625 బెడ్లు రోగులకు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఓపిడి, రోగులకు మందులు పూర్తిగా ఉచితమ న్నారు. కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తుందని, ఇందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తి సహాయ,సహ కారాలు అందిస్తోందని స్పష్టం చేశారు.కావున ఇప్పటికైనా వైసిపి నాయకులు అసత్య ఆరోపణలు మాని,అభివృద్ధికి సహకరించాలనిఆయనవిజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిఆకుల కృష్ణమూర్తి, బర్నేపల్లి రవికుమార్, డాక్టర్ అజ్మతుల్లా ఖాన్,జేకే వర్మ,పూల నాగరాజు, పిల్లస్వామి నాయక్,మఠం కిరణ్ కుమార్,శ్రీకాంత్ బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరు నీటిమునిగిన రోడ్లను పరిశీలించిన ముక్కా రూపానంద రెడ్డి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని వర్షాల ప్రభావంతో పలు ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడంతో పాటు పాత రోడ్లు అధ్వాన పరిస్థితికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక టీడీపీ ఇంచార్జి , కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి స్వయంగా పలు వీధుల్లో పర్యటించి పరిస్థితిని గమనించారు.పర్యటనలో ఆయన ప్రజలతో షాప్ యజమానులతో మాట్లాడి ఎక్కడెక్కడ నీరు నిలుస్తుందో, డ్రైనేజీ వ్యవస్థ ఎక్కడ డ్యామేజ్ అయిందో అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పాత రోడ్లు పూర్తిగా దెబ్బతిన్న ప్రాంతాలను కూడా పరిశీలించి, వర్షాల వల్ల ఏ రోడ్లు



ప్రమాదకరంగా ఎలా మారాయో వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు తక్షణ చర్యలు తీసుకుంటాం అని ఆయన అన్నారు. ఎక్కడ నీరు నిలిచినా వెంటనే పంపులు ఏర్పాటు చేసి నీరు తొలగించాలి. డ్రైనేజీ లైన్లను శుభ్రం చేయడం తో పాటు దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో శుభ్రంగా సురక్షితంగా ఉండేలా కృషి చేస్తాం. కోడూరు ప్రజలకు ఈ ఆపత్ సమయంలో ఎప్పుడైనా 24 గంటలు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జయప్రకాశ్ ,మౌలా అనంత రాజు పేటకు చెందిన ఆకేపాటి సుకుమార్ రెడ్డి స్థానిక నాయకులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# వలసపల్లెలో రచ్చబండ,కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన

### హాజరైన ఎస్.నిస్సార్ అహ్మద్,ఎన్.అనూషా రెడ్డి – ఘనస్వాగతం పలికిన యువనాయకులు గువ్వల నాగరాజ రెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** వలసపల్లి పంచాయతీ,జవహర్ నవోదయ పాఠశాలకు ఎదురుగాసర్పంచ్,యువ నాయకులు గువ్వల నాగరాజ రెడ్డిఅధ్యక్షతనరచ్చబండ,ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణపై కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదనపల్లి వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,పరిశీలకులు నూతన కాలువ అనూషా రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి,జన్నే రాజేంద్ర నాయుడు, మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వీ.ఎస్ రెడ్డి,మండల వైసిపీ కన్వీనర్ దండు కరుణాకర్ రెడ్డి,యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ ఇర్ఫాన్, ఎంపిటిసి మునిరెడ్డి తదితరులు హాజరయ్యారు. ముందుగా వీరికి నాగరాజ రెడ్డి శాలువాలు, పుష్పగుచ్ఛాలతోఘనస్వాగతంపలికారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలకు మేలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం,వారి విధానాలతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టి పేద విద్యార్థులకు వైద్య వైద్యను చేరువు చేసేందుకు కృషి చేశారన్నారు. అయితే వాటిని ప్రస్తుతం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పిపిపి విధానంలోకి మార్చి పేద విద్యార్థులకు వైద్య విద్యను అందని ద్రాక్ష చేయడమే కాకుండా,నిరుపేదలకు ఉచిత వైద్యాన్ని దూరం చేస్తోందని విమర్శించారు.ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమే సీఎం చంద్రబాబు విజనరీ అని విమర్శించారు.గత ప్రభుత్వం నిర్మించిన మెడికల్ కళాశాలలో నాణ్యతగా లేవని కూటమి నేతలు గగ్గోలు పెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు.మెడికల్ కళాశాల లను పిపిపి విధానంలో నిర్వహిస్తే ప్రజలు, నిరుపేద విద్యార్థులు నష్టపోతారన్నారు.అంతేకాకుండా ప్రైవేట్ సంస్థలకు కొన్ని సంవత్సరాలపాటు నిర్వహణకు ఒప్పందం కుదుర్చుకోవడం జరుగుతుందని తద్వారా వైద్య విద్య,వైద్యాన్ని కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు.కావున ప్రైవేటీకరణ,పిపిపి విధానానికి వ్యతిరే కంగా వైఎస్ఆర్సిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం వలసపల్లి సర్పంచ్ గువ్వల నాగరాజ రెడ్డి మాట్లాడుతూ నాడు ప్రజలకు మంచి చేయాలని మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో తీసుకొస్తే,నేడు కూటమి ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు.వలసపల్లి పంచాయతీలో వైసిపి కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తోందని,ఇందుకు పంచాయతీ ప్రజల సహకారం మరువలేనిద న్నారు. కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చిప్పిలి మల్లికార్జున రెడ్డి, కొత్తిండ్లు హబీబ్,స్థానిక వైసిపి నాయకులు ఎన్.పెద్ద రెడ్డెప్ప రెడ్డి,ఎన్.సురేంద్ర రెడ్డి,జన్నే నాగరాజ, ఉదయ్ కుమార్ రెడ్డి,నాగయ్య,టి.నాగభూషణ్ రెడ్డి,సి.సిద్ధారెడ్డి,పంచాయతీ మహిళా అధ్యక్షురాలు శ్యామలమ్మ,కార్యదర్శిజ్యోతి,పి.వి.రమణ, మహదేవరెడ్డి,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# మదనపల్లెకి 30 వర్క్ షెడ్లు,మగ్గాలు,మగ్గం పరికరాలు మంజూరు

### నేడు ఎమ్మెల్యే షాజహాన్ బాషాచే పంపిణీ – జిల్లా చేనేత,జౌళి శాఖాధికారి ఆర్.పవన్ కుమార్ రెడ్డి వెల్లడి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భారత ప్రభుత్వం చేనేత మరియు జౌళి మంత్రిత్వ శాఖ 2023 – 24సంవత్సరానికిగాను4 స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం పథకాలను మదనపల్లి నియోజక వర్గంలోని కోళ్ల బైలు,రాజానగర్,నీరుగుట్ట వారి పల్లి,మదనపల్లి రూరల్ ప్రాంతాలకు మంజూరు చేయడం జరిగిందని శుక్రవారం జిల్లా చేనేత మరియు జౌళి శాఖాధికారి ఆర్.పవన్ కుమార్ రెడ్డి వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4 క్లస్టర్ల మొత్తం ప్రాజెక్టు వ్యయం 580.14 లక్షలని ఈ పథకం క్రింద మోటరైజెడ్ పర్న వెల్డింగ్‌డబ్బామిషన్లు,గుంత మగ్గాలు,ఫ్రేం మగ్గాలు ,240 హుక్స్ జాక్ కార్డు,ఎలక్ట్రానిక్ జాకార్డు మెషిన్,మోటరుతో కూడిన లిస్టింగ్ మిషన్ 3 లివర్ 2 లివర్ పరికరాలు మొదలైనవి చేనేత కార్మికులకు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ పథకం కింద చేనేత లబ్ధిదారుల నుండి వారు కోరిన పరికరాల మొత్తం విలువలో 10 శాతం మొత్తాన్ని వారి వాటా కింద చెల్లించాలని,మిగిలిన 90 శాతం



మొత్తాని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని వివరించారు.ఇందులో మొదటి విడతగా 425 మంది క్లస్టర్ సభ్యులకు చేనేత మగ్గాలు మరియు ఇతర మగ్గాలు సంబందిత పరికరాలను పంపిణీ చేయుడానికిగాను రూ 228.522 లక్షల మంజూరయ్యాయని స్పష్టం చేశారు.తద్వారా మొదటి విడతలో మంజూరైన మొత్తం పరికరాలను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయబడుతాయని అలాగే అర్హులైన 30 మంది చేనేత కార్మికులకు 30 వర్క్ షెడ్డులను మంజూరు చేయడం జరిగిందన్నారు.ఒక్కొక్క వర్క్ షెడ్డుకు రూ.1,20,000 మంజూరు చేయడం జరుగుతుందని,ఈ మొత్తం నిధులను కూడా కేంద్ర ప్రభుత్వ వాటా నుండి చెల్లించడం జరుగుతుందని,ఇందులో లబ్ధిదారులు ఎటువంటిరుసుముకూడా చెల్లించాల్సిన అవసరం లేదని జిల్లా చేనేత మరియు జౌళి శాఖాధికారి ఆర్.పవన్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.కావున పైన పేర్కొన్న నాలుగు క్లస్టర్ సభ్యులకు చేనేత మగ్గాలు మరియు ఇతర మగ్గం పరికరాలను మదనపల్లి శాసనసభ్యులు ఎమ్.షాజహాన్ బాషా అధ్యక్షతన నేడు అనగా శనివారం ఉదయం 11గంటలకు మదనపల్లి పట్టణం మారుతీ నగర్ నందు గల శ్రీఆంజనేయ స్వామి గుడి వెనక ఉన్న శ్రీనివాస కళ్యాణ మండపం నందుఎమ్మెల్యేపంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు.కావునసంబంధితలబ్ధిదారులు తప్పని సరిగా హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల 28 నజరిగే ధర్నా విజయవంతం చేద్దాం

- భవణ నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి – కూటమి ప్రభుత్వం హామీ అమలు చేయాలి
- ఈనెల 28న అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కరపత్రాలు విడుదల

**కేవిపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో భవణ నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, కూటమి ప్రభుత్వం నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని ఈనెల 28న అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భవణ నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నా విజయవంతం చేద్దామని ,భవణ నిర్మాణ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి కే నరసింహులు తెలిపారు. శుక్రవారం పీలేరు పట్టణంలో ధర్నా కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు భవణ నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, పడాల రమణ ఆహ్వానితులుగా పాల్గొంటారని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి



వచ్చాక భవణ నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని, సంక్షేమ బోర్డులో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సొంత నిధులు కోటి రూపాయలు జమ చేస్తానని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు.గత ప్రభుత్వం జీవో నెంబర్ 17 ద్వారా దారి మళ్లించిన సంక్షేమ బోర్డు నిధులను తక్షణమే బోర్డులో జమ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40వేల పెండింగ్లో ఉన్న క్లైములకునిధులువిడుదల చేయాలని కోరారు. భవణ నిర్మాణ కార్మికుల అడ్డాల వద్ద కార్మికులకుమౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భవణ నిర్మాణ కార్మిక సంఘనాయకులుఏనాగరాజు రమణమ్మ ముబారక్ కళావతి సిద్ధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గోడపై నుండి పడి విద్యార్థికి తీవ్రగాయాలు

### – వైద్యానికి ఆర్థిక సాయం కోసం తల్లిదండ్రులు వేడుకోలు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ షమీ కుమారుడు మహమ్మద్ అయాన్ (6) ప్రమాదవశాత్తు ఓగోడపైనుండిక్రిందకుపడి తీవ్ర గాయాలకు గురయ్యాడు. దీంతో కిడ్నీలు ఎక్కువగా దెబ్బతిని తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు.బాలుడికి అపరేషన్ చేయించకుంటే ఆ ఇన్ఫెక్షన్ గుండెకు చేరే అవకాశం ఎక్కువగా ఉందని వైద్యులు తెలిపారు.బాబుకు తక్షణం ఆపరేషన్ కోసం పది లక్షల వరకు ఖర్చవుతుందని డాక్టర్లు తెలిపారు.ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న సెమీకి వైద్యం చేయించే ఆర్థిక స్థోమత లేకపోవడంతో వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.తమ కుమారుడి ఆపరేషనుకు దాతలు సాయం చేసి బాబు ప్రాణాలు కాపాడాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.సాయం చేయదలచిన వారు 78937 17761 అనే మొబైల్ నెంబరుకు ఫోన్ చేయాలన్నారు.కావున మనసున్న దాతలు ముందుకొచ్చి బాలునికి ప్రాణదానం చేయాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

# కరెంటు షాక్‌తో యువకుడికి తీవ్ర గాయాలు



**రాజంపేట క్రైమ్ మేజర్‌న్యూస్ :** పెనగలూరు (మం) నారాయణ నెల్లూరులో పొలంలో వ్యవసాయం చేస్తుండగా కరెంటు షాక్ తగిలి వ్యక్తికి తీవ్ర గాయాలుఅయ్యాయి. నారాయణ నెల్లూరు గ్రామానికి చెందిన మొలకల సాయి (24) శుక్రవారం సాయంత్రం పంట పొలంలోవరి కోత యంత్రం పై కూర్చొని ఉండగా విద్యుత్ మెయిన్ వైర్ తగిలి ప్రమాదవశాత్తు యంత్రం పై పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతోకుటుంబసభ్యులు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం క్షత్ర గాత్రుడిని మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు.

# విద్యార్థినులకు నాణ్యమైన భోజనం వడ్డించాలి

### – ఎంపిడిఓ అబ్దుల్ షుకూర్ సూచనలు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** విద్యార్థినులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని మధ్యాహ్నం భోజన వర్కర్లకు ఎంపిడిఓ అబ్దుల్ షుకూర్ సూచించారు.శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందించే ఉద్దేశంతో మధ్యాహ్నం భోజనం పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.ఈ పథకంలోభాగంగాఒక్కోరోజు ఒక్కో రకమైన ఆహారంపిల్లలకువడ్డించాలని,మెన్యు ప్రకారం విద్యార్థులకు సక్రమంగా అన్నిరకాల ఆహారంఅందించాలన్నారు.మధ్యాహ్నభోజనంపథకంలోనిర్లక్ష్యం వహించరాదన్నారు.అనంతరంవిద్యార్థినులతోమధ్యాహ్నంభోజనం నాణ్యతపై ఆరా తీశారు.

**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE MADANAPALLE**

**O.S. NO: 869/2022**

Plaintiffs: Samakari Sudhakara and another
VS
Defendants: Pathan Manzoor and 2 others

**To Defendant No.1**

Pathan Manzoor, aged about 33 years, S/o.P.Khader Basha, residing at D.No.2- 250-E-2-7, Reddies Colony, Madanapalle Town and Mandal, Annamayya District.

Please take notice that, the above case filed by the plaintiffs against you posted to your appearance on 07-11-2025 at 10:30 A.M. If you failed to appear on the said date either through an advocate or personally, the matter will be decided in exparte.

// By the order of the court//
A.Ehesanullah, Advocate, Madanapalle.

A. Ehesanullah.B.Com., B.L,
C. Vijayakumar Reddy.M.Com., LL.B.,
Shaik Nisar Ahmed. B.Sc., LL.B.,
S.Imran, B.Tech., LL.B.,
ADVOCATES
MVK PLAZA, Marpuri Street
Madanapalle-517325
Cell:90145 85987, 93462 25070

# ఆలయాలు నాగరికతకు ప్రతీకలు

- ఎగువ అబ్బవరంలో నూతనంగా నిర్మించిన కనకదుర్గమ్మ ఆలయ ప్రారంభం
- విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి, ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆలయాలు నాగరికతకు ప్రతీకలని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు,ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాథ రెడ్డి లు అన్నారు. రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని ఎగువ అబ్బవరంలో నూతనంగా నిర్మించిన కనక దుర్గమ్మ ఆలయం ప్రారంభం విగ్రహ ప్రతిష్ఠ పూజలలో శ్రీకాంత్ రెడ్డి, ఆకేపాటి అమర నాథరెడ్డి లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు కార్యక్రమ నిర్వాహకులు తిమ్మసాని ఆనంద రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికి,వారి చేత ప్రత్యేక పూజలు గావింపచేసి, ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి, ఆకేపాటి అమరనాథ రెడ్డి లు మాట్లాడుతూ దేవాలయాలు మన భక్తి, సంస్కృతి ప్రతీకలన్నారు. గ్రామాభివృద్ధికి భక్తి భావం, సామాజిక ఐకమత్యం కీలకమవుతాయన్నారు. ఈఆలయంగ్రామానికి ఆధ్యాత్మికకేంద్రంగానిలవాలని వారు ఆకాంక్షించారు. కనకదుర్గమ్మతల్లికరుణా కటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా జీవించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, వైఎస్ఆర్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, మాజీ వైస్ ఎంపిపి గంగిరెడ్డి, బిసిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్,నాయకులుసుగవాసిశ్యామ్ ,దివాన్, శంకర్‌రెడ్డి,శ్రీనివాసులురెడ్డితదితరులు పాల్గొన్నారు.



## భద్రకాళి ఆలయంలో కార్తీకమాస పూజ

ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన భద్రకాళి



**చిట్వేలి,మేజర్‌న్యూస్ :** కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి, పాత చిట్వేలి లో వెలసిన ఆలయంలో శుక్రవారం, కార్తీక మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రకాళిఅమ్మవారికిపంచా మృతాభిషేకం. కుంకుమార్చన, ఆలయ ప్రధాన అర్చకులు మృత్యుంజయ, ఆలయంలో విశేషంగా కైకర్యాలు నిర్వహించారు. అభిషేకంఅనంతరంఅమ్మవారికి పట్టుచీరతోపూల మాలలతో అత్యంత సుందరంగా అమ్మ వారిని అలంకరించారు. ప్రత్యేక మాసం కావడంతో మహిళలు అధిక సంఖ్యలోఆలయానికి చేరుకొని అమ్మవారి సేవలో తరించారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు ఆలయ నిర్వహకులు అమ్మవారి కైకర్యాలకు వినియోగించిన తీర్థప్రసాదాల వినియోగాన్ని భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో మహిళలు, ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి ప్రవాహాల వద్ద సూచిక బోర్డులు లేకపోవడం విచారకరం..

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** పెద్దేరు ప్రాజెక్ట్ తో పాటు చిన్నేరు ప్రాజెక్ట్ పరిధి లోని వేపలపల్లి రహదారి, శివాలయం రహదారి, కొటాల ఏటి గట్టు, చౌడసముద్రం సమీపంలోని పెద్దేరు ప్రవాహం, ఇంకా పలు గ్రామాలకు సమీపంలోని చెరువులు , కుంటలు వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంది.గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో పలుచోట్ల నీటి ప్రవాహాలు పొంగి పొర్లుతున్నాయి. ఈ ప్రవాహాల వద్ద ఎలాంటి సూచిక బోర్డులు లేకపోవడం విచారకరం.గతంలో వేపల్లెపల్లి వద్ద ఓ చిన్నారి నీట మునిగాడు. అదేవిధంగా పెద్దేరు మొరవ నీటిలో చిన్నారులు మృతిచెందగా చౌడ సముద్రం ఏరు వద్ద పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి.నీటి ప్రవాహాలతో అటు వైపున ఉన్న గ్రామాల ప్రజలకు పాలు, మంచి నీరు, నిత్యవసరాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని సర్పంచ్‌లు మౌలాలి, సహదేవ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, చెంద్రాయుడు విలేకరులకు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే నీటి ప్రవాహాలు వద్ద సూచిక బోర్డులు, రహదారుల మరమ్మతులు చేయాల్సి ఉంది.



## బాలికలు అన్ని రంగాలలో ముందుడాలి



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** నేటి ఆధునిక సమాజంలో బాలికలు విద్యతో పాటుక్రీడలుఅన్నిరంగాలలోరాణించాలనిఅంగన్వాడి సూపర్వైజర్లు రమణమ్మ, చంద్రకాంత సూచించారు. శుక్రవారం తంబళ్లపల్లె జడ్పీ హైస్కూల్, కస్తూరిబా బాలికల పాఠశాలలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు చదువు పట్ల శ్రద్ధ చూపించాలని, బాల్య వివాహాలతో జరిగే అనర్థాలు, బాలికల సంరక్షణ కోసం టోల్ ఫ్రీ నెంబర్ లు1098,100,181గురించి,జెండర్ ఈక్విటేషన్ గురించిఅవగాహనకల్పించారు. ఈ సందర్భంగా బాలికలకు విద్య,వ్యాసరచన, స్పీచ్ పోటీలు నిర్వహించి హెడ్ మాస్టర్ చేత బహుమతులు అందజేశారు.

## శ్రీనారవమాను గంగమ్మ ఆలయంలో విశేష పూజలు,అభిషేకాలు

అమ్మవారిని దర్శించుకున్న పసుపులేటి చలపతి,శశికుమార్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పొన్నీటిపాళ్యం పంచాయతీ, పనసమాకులపల్లిలో వెలసిన శ్రీనారవమాను గంగమ్మ ఆలయంలో శుక్రవారం అభిషేకంతో పాటు విశేష పూజలు నిర్వహించారు.గ్రామస్తుల ఆహ్వానం మేరకు కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి,ఆయన తనయుడు పసుపులేటి శశి కుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు.వారిని ఆలయ సాంప్రదాయాల మేరకు సన్మానించి,అమ్మవారి దర్శనం భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ ఇటీవల కాలంలో నిర్మించిన నారవమాను గంగమ్మ ఆలయం ఎంతో అద్భుతంగా ఉందన్నారు.కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారు ప్రసిద్ధిగాంచారన్నారు.అమ్మవారి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని,తద్వారా ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మణికుమార్,సుశీల,జీవి నాయుడు,రాజ్ కుమార్,చిప్పిలి మల్లిరెడ్డి ,బీవైఎస్ పునీత్,శ్రీనివాసులు, పతి,కదిరప్ప,రఘుపతి నాయుడు,చిరు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై దృష్టి ఉంచకపోతే చర్యలు..

ఎంపీడిఓ పట్నాయక్

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలో పారిశుద్ధ్య పనులు తోపాటు తాగునీటి సరఫరా, వీధిలైట్లు, తదితర అంశాలపై దృష్టి సారించాలని ఎంపీడిఓ పట్నాయక్ సూచించారు. శుక్రవారం ఆయన డిప్యూటీ ఎంపీడీవో ఈశ్వర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసరావు లతో కలసి ఆర్.టి.సీ బస్టాండ్, కాలనీ,మశీదువీధి, కృష్ణానగర్, విశ్వనాధ వీధి, వెంకటేశ్వర వీధిలలో పర్యటించి అక్కడ మురికినీటి కాలువలు నిర్మాణం, మురికినీటి కాలువలపై మూతలు వేయడం ఇంకా పలు సమస్యలను అడిగి తెలుసుకునిపరిష్కారానికి చర్యలు తీసుకోవాలనికార్యదర్శికి సూచించారు. ఆయన వెంట పంచాయతీ పద్మావతి, భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.



## మంత్రి నాదెండ్లను కలిసిన దారం అనిత దంపతులు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మూడు రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం తిరుపతికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ని పద్మావతి గెస్ట్ హౌస్ నందు జనసేన పార్టీ రాయలసీమ రీజనల్ కో-ఆర్డినేటర్ దారం అనిత,దారం హరి ప్రసాద్ శ్రీరామ రామాంజనేయులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా మంత్రిని దుశ్శాలువతో సత్కరించి,ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా దారం అనిత మాట్లాడుతూ మంత్రి నాదెండ్ల మమ్మల్ని ఎంతో ఆప్యాయంగా పలకరించారన్నారు.జనసేన పార్టీలో ఆయన ఎంతో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు.పౌరసరఫరాల శాఖను సమర్థవంతంగా నిర్వహిస్తూ రాష్ట్ర అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నారని కొనియాడారు.మంత్రిని కలవడానికి పెద్దఎత్తున జనసైనికులు తరలి వచ్చారని ఆమె తెలిపారు..

## చైతన్య సంస్థలో ఘనంగా అంజద్ ఖాన్ జన్మదిన వేడుకలు

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** గ్రేటర్ రాయలసీమ ఇమామ్ హౌసింగ్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ మరియు మౌలానా మొహిద్దిన్ మరియు మెరీనా మల్టీమీడియా అండ్ టెక్నాలజీ ఫౌండర్ అంజాద్ జన్మదిన వేడుకలు శుక్రవారం దేవత నగర్ నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని చిన్నారులుఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధుల మధ్య కోలాహలంగా జరిగింది. సంస్థలోని చిన్నారుల కేరింతల నడుమ అంజద్ ఖాన్ కి స్వాగతం పలికారు. సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి తదుపరి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలు,ఆనంద వృద్ధాశ్రయం మరియు ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ద్వారా అందిస్తున్న సేవలు పిల్లల గురించి వృద్ధుల గురించి వివరించారు.అనంతరం మౌలానా అంజద్ మాట్లాడుతూ సంస్థకు రావడం చాలా ఆనందకరం ఈ పిల్లలను చూస్తూ తన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం అదృష్టకరమన్నారు.సంస్థ చేస్తున్న సేవలు సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని,భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అంజద్ ఖాన్ సహాయ,సహకారాలుఎప్పుడూసంస్థకు ఉంటాయని భరోసానిచ్చారు. తదుపరి పిల్లలందరికీపండ్లు,జ్యూసులు,బ్రెడ్అందించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇందులో భాగంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి అంజద్ ఖాన్ ని ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

